మచ్చబొల్లారం డివిజన్‌లోని మల్లన్నస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

కీసరగుట్టలోని శివలింగానికి పూజ చేసి భక్తులు

కీసరగుట్టలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచిఉన్న భక్తజనావళి

పోచారంలో స్ఫటిక లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతులను రథం ఊరేగిస్తున్న గ్రామస్తులు

శామీర్‌పేట: లక్ష్మాపూర్ మరకత రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

జవహర్‌నగర్‌లోని శివాలయంలో భక్తుల కోలాహలం

జాగరణ విడిచి..ఈశ్వరుడిని కొలిచి

- కీసరలో కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామివారికి భక్తుల పూజలు

కీసర,ఫిబ్రవరి27: మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా కీసరగుట్ట భవానీ రామ లింగేశ్వరస్వామివారి ఆలయం గురువారం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తజనావళితో ఓంనమఃశివయా.. శంభో శంకర హరహర మహాదేవ అంటూ శివనామస్మరణతో కీసర గుట్టమారిపోయింది. శివరాత్రిపర్వదినంకు వచ్చిన భక్తులు కీసరగుట్టలోనే జాగరణ చేసి ఒక్కపొద్దును విడిచి స్వామివారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్లు భక్తులు నిండిపోయాయి. స్వామి దర్శణం అనంరతం భక్తులు కాశీవిశ్వేరాల యం, లక్ష్మీ నర్సింహస్వామివారిని,నాగదేవత అమ్మవా ర్లను దర్శించుకున్నారు. అంతకు ముందు స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభి షేకం, కల్యాణ మంటపంలో సామూహిక అభి షేకాలు, రుద్రస్వాహాకార హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగాలకు పంచామృతంతో అభిషేకాలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

కీసరగుట్టలో నేడు

మహాశివరాత్రి పర్వదినంలో భాగంగా శుక్రవారం శుక్రవారం స్వామివారికి ఉదయం 5.30గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభి షేకం, కల్యాణ మంటపంలో సామూహిక అభి షేకాలు, సాయంత్రం7గంట ల నుంచి ప్రదో షకాలపూజ, హారతి, మంత్రపుష్పం, రాత్రి 8గంటలకు వసంతోత్సవం, పుష్పయాగం వంటి పూజలు నిర్వహిస్తారు.

రాజగోపురం ముందున్న షెడ్‌లో సేద తీరుతున్న భక్తులు

సత్యనారాయణ స్వామి ఆలయంలో కళ్యాణ నిర్వహిస్తున్న అర్చకులు.

రామంతాపూర్: వెలుగుట్ట శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ ప్రతి నిధులు.

ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలి

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 27: మండలంలోని గౌడవెల్లి గ్రామంలో అన్యాక్రాంతమవుతున్న ఎవెక్యూ ప్రాపర్టీ భూమిని కాపాడాలని కోరుతూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు నరేందర్ రెడ్డి గురువారం ఫిర్యాదు చేశాడు. గ్రామంలోని సర్వే నెంబర్ 331/1,2, 352, 364/1,2, 365/1,2లో గల 29-24 గుంటల ఎవెక్యూ ప్రాపర్టీ భూమి ఉండగా, పన్నెండు సంవత్సరాలుగా తహసీల్దారులు దీనిపై ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చి కబ్జాదారులకు సహకరించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. సుమారు రూ. 300 కోట్ల ప్రాపర్టీని కబ్జా చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు వేయాలని, అన్యాక్రాంతం కావడానికి సహకరించిన అధికారులపై ప్రభుత్వ శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విజ్ఞాన ప్రదర్శనకు బస్సును ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్,ఫిబ్రవరి27: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శనను వీక్షించేందుకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 5 ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు వీక్షించేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బస్సులను ఏర్పాటుచేసి వారిని గురువారం పంపించారు. దీంతో విద్యార్థినీవిద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్, నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేష్, రాముయాదవ్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, ఉపేందర్, బైరు అనిల్, సాయిగౌడ్, నర్సింగ్, వాసు, బాలకృష్ణ, వినీత్, సంతోష్ గుప్త, నవాబ్, శివగౌడ్, సుమన్‌గౌడ్, అరుణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


విజ్ఞాన ప్రదర్శనను వీక్షించేందుకు బయలుదేరిన బస్సులు

భూగర్భ డ్రైనేజీ పనులకు టెండర్లు పిలవాలి

జలమండలి మేనేజర్ సంతోష్‌కుమార్‌ను కలిసిన కార్పొరేటర్ శాంతి

రామంతాపూర్,ఫిబ్రవరి 27: నాచారం డివిజన్‌లోని భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించిన పనులకు టెండర్లు పిలవాలని జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్‌ను గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం శ్రీ స్ఫటిక లింగేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న గ్రామస్తులు

ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉత్తరాల ఉద్యమం కొనసాగిస్తాం


ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27: సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమాన్ని ప్రభుత్వం దిగివచ్చే వరకు కొనసాగించాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్‌అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగంగా పూర్వ విద్యార్థి దాసరి గణేశ్ యాదవ్ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను స్పీడ్ పోస్టు చేశారు. గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించే వరకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందిప్రేమ్ కుమార్, కొత్తకొండ వెంకటేశ్, మానుక కుమార్, అందెల అభిలాష్ యాదవ్, బాల కృష్ణ, నర్సింగ్, లంబ శేఖర్, అహ్మద్, ప్రసన్న, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అఖండ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

ఘట్‌కేసర్‌లో అఖండ జ్యోతి యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27: శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి వారి31వ అఖండ జ్యోతి యాత్ర గురువారం సాయంత్రం ఘట్‌కేసర్‌కు చేరుకుంది. మహాశివరాత్రి పర్వదినాన నగరంలోని యాదగిరి భవన్ నుంచి ప్రారంభమైన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి అఖండ యాత్ర ఘట్‌కేసర్ చేరుకోవటంతో స్థానిక నాయకులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికి మంగళనీరాజనాలను సమర్పించారు. 12 అడుగుల ఎత్తుతో శ్రీ స్వామి వారు అమ్మవారల ప్రతిమలతో దేదీప్యమానమైన దీపకాంతులతో సుర్వాంగ సుందరంగా ఆలంకరింపబడిన దివ్య పుష్పరథంపై వచ్చిన స్వామి వారికి ఘనంగా పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం, ఎస్సై ప్రభాకర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్మా రెడ్డి, మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ముత్యాలు యాదవ్, దేవేందర్ ముదిరాజ్, పల్లె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

జీఎం అశోక్‌రెడ్డికి కార్పొరేటర్ మేకల సునీత వినతి ఇస్తున్న దృశ్యం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 27: గౌతంనగర్ డివిజన్‌లో గౌతంనగర్, వాణినగర్, ఏకలవ్యనగర్, యాదవ్‌నగర్‌లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ గురువారం ఖైరతాబాద్ జలమండలి జీఎం అశోక్‌రెడ్డిని గురువా రం కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన తాగునీటి సమస్య రాకుండా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులురాముయాదవ్, బైరు అనిల్, నర్సింహరావు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

శామీర్‌పేటలో టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనా

క్రికెట్ విజేతలకు ట్రోఫీ అందించి అభినందిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఘట్‌కేసర్‌లో జరిగిన వాలీబాల్ క్రీడల విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న విజయ్‌గౌడ్ తదితరులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 27: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శామీర్‌పేట సీఐ సానశ్రీనాథ్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో శివరాత్రి సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు క్యాతం మధుకృష్ణ ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పట్టుదలతో ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. 14 టీమ్స్ పాల్గొన్న టోర్నమెంట్‌లో మొదటి బహుమతి లక్ష్మాపూర్ శివలీల యూత్, రెండోబహుమతి లక్ష్మాపూర్ తండా యూత్ గెలుచుకున్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగరాజు, సర్పంచ్ ఆంజనేయులు, ఎస్ఐ పరుశురాంనాయక్, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ, బాలేశ్‌గౌడ్,ఎల్లం, గోపి, శ్రీనివాస్ చారి, షావుకారి, నగేశ్, అశోక్ ,కరుణాకర్, సంతోశ్‌గౌడ్, యువజన సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని బీఆర్ఎస్ మున్సిపల్ నాయకుడు పల్లె విజయ్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రో వాలీబాల్ లీగ్ సీజన్-2 క్రీడల ముగింపు కార్యక్రమంలో పల్లె విజయ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రామంతపూర్: మహాశివరాత్రి జాగరణలో భాగంగా సింగిరెడ్డి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో కుషాయిగూడ వాలీబాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన క్రికెట్‌టోర్నమెంట్‌లో ఉప్పల్ చిల్కానగర్ డివిజన్‌కు చెందిన సేవ్ ద టైగర్స్ టీం కెప్టెన్ కొల్లూరి శ్యామ్ విజేతగా నిలిచింది. రెండో స్థానం రన్నరప్‌గా నిలిచి 30వేల బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా టీం సభ్యులను గురువారం చిలకానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, శ్యామ్ టీం సభ్యులు ఎంస్‌గౌస్, తిరుపతి, శ్యామ్, రాకేశ్, రవి, మస్తాన్, భాను, వాసు ,ప్రసాద్ ప్రవీణ్, పాల్గొన్నారు.

ఎక్కడి చెత్త అక్కడే..

జవహర్‌నగర్, ఫిబ్రవరి 27: చెత్తాచెదారం పశువులకు ఆవాసంగా నిలుస్తుంది. జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్ ప్రధాన రహదారి పక్కనే చెత్తాచెదారం వేయడంతో పశువులు మేతగా మారింది. దీంతో పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఖాళీ ప్రదేశం ఉండటంతో చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు రోడ్డుపై చెత్త వేయడంతో డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తుంది. రహదారిపై వెళ్ళే వాహనదారులు దుర్వాసనకు ముక్కుమూసుకుని వెళ్లాల్సి వస్తుంది.

కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేసి తమ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 24వ తేదీలోగా తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవాలని సూచించారు.

కాలనీల అభివృద్ధికి తోడ్పాటు..

మియాపూర్, ఫిబ్రవరి 27: కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మి యాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపా టి శ్రీకాంత్ అన్నారు. ప్రజలను భాగస్వా మ్యం చేస్తూ ముందుకు సాగాలని ఆయ న పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీ నూతన సంక్షే మ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్‌ను గురువారం ఆయన కార్యాలయంలో క లుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను ఆయన అభినందించారు. కాలనీలో డ్రైనేజీలు, తాగునీరు, అంతర్గ త రహదారులు, మెరుగైన విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత అందిస్తానని, ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలి సూచించారు. సామాజికంగా కాలనీ ప్రజల్లో చైతన్యాన్ని నింపి అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అయ్యేలా చైతన్య పరచాలని కా ర్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మణ్, విక్ర మ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నాగరాజు(ఫైల్)

చర్లపల్లి, ఫిబ్రవరి 27:వ్యక్తి అదృశ్యమైన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లాపూర్‌లో నివాసముండే దేరంగుల నాగరాజు(49) స్థానికంగా మేస్త్రీ పనులు చేస్తూ తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. కొంత కాలంగా నాగరాజు మతిస్థిమిత్తం సరిగ్గా లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు వైద్యం చేయిస్తున్నారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే నాగరాజు గతనెల 28న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటికీ ఇంటికి రాకపోవడంతో ఆయన కుటంబ సభ్యులు అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బోడుప్పల్, ఫిబ్రవరి 27: బోడుప్పల్ ఆంజనేయనగర్ ఫీడర్ పరిధిలోని ద్వారకానగర్ ఫేస్-1, ద్వారకా నగర్‌ఫేస్-2, అశోక్‌నగర్, గాయత్రినగర్, ఉదయలక్ష్మీనగర్ కాలనీలో మెయింటెనెన్స్‌లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు

పీర్జాదిగూడ: పీఎన్‌టీ కాలనీ, కమలానగర్ భరత్‌పురి కాలనీతోపాటు వరంగల్ జాతీయ ప్రధాన రహదా రిలో శుక్రవారం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మాల్లాపూర్:మల్లాపూర్ డివిజన్ పరిధిలో నోమా 33/11 కేవీ సూర్యనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు శక్తిసాయినగర్, సూర్యనగర్,గల్మోహర్ గార్డెన్, మల్లికార్జుననగర్,గోకుల్‌నగర్, చండీయా నగర్, ఎస్ ఎస్ నగర్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీల్లో విద్యుత్ సరఫరాకుఅంతరాయం కలుగుతుందనిఏఈ నాగరాజ్ తెలిపారు.

యువకుడి రిమాండ్

శ్రీధర్(ఫైల్)

ఘట్‌కేసర్,ఫిబ్రవరి27: గంజాయి మత్తులో ఐదేండ్ల చిన్నా రిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ యువకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్ కేసర్ పట్టణానికి చెందిన కావటి శ్రీధర్ ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ బాలిక (5)కు మాయమాటలు చెప్పి స్థానికంగా ఉన్న చెట్లపొదల్లోకి తీసుకెళ్లాడు. దుస్తులు విప్పి అసభ్యంగా ప్రవర్తించడంతో బాలి క కేకలు వేసింది. దీంతో స్థాని కులు గమనించి ఆ యువకున్ని పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమా చారం అందించి అప్పగించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు యువకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

2న ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27: కూకట్‌పల్లి రాందేవరావ్ వైద్యశాలలో మార్చి 2న ఉచిత డెర్మటాలజీ, ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీఈఓ యోబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు స్వాతి, శ్రీహర్షల పర్యవేక్షణలో వైద్యసేవలు చేపడుతామని అన్నారు.